# కీన్యా రాష్ట్రపతి ఊహూరు కెన్యాత్త కు ప్రధాన మంత్రి పంపిన లేఖ సారాంశం

సెప్టెంబర్ 22, 2013

కీన్యా రాష్ట్రపతి ఊహూరు కెన్యాత్త కు ప్రధాన మంత్రి పంపిన లేఖలో నైరోబి లో జరిగిన తీవ్రవాద దాడిని గట్టిగా ఖండించారు.

లేఖ యొక్క సారాంశం ఈ క్రింద ఇవ్వబడింది:

"ఎక్సెలెంసి,
నైరోబి లోని వెస్ట్ గేట్ మాల్ లో నిన్న జరిగిన క్రూరమైన తీవ్రవాద దాడిని విని నేను తీవ్ర విభ్రాంతికి మరియు బాధ కు గురైయ్యాను. అనుక్షణం పొంచివున్న తీవ్రవాద ప్రమాదాన్ని ప్రపంచమంత అంతా కూడా కలిసికట్టుగా అంతమొందించవలసిన అవసరాన్ని ఈ సంఘటన గుర్తు చేస్తుంది. కీన్యా మరియు భారత్ నాగారికులతో సహ ఎంతోమంది అమాయక ప్రజలను బలిగొన్న ఈ క్రూరమైన మరియు విచక్షణారహిత దాడిని భారత్ గట్టిగా ఖండిస్తోంది.

ఈ విచార సమయములో మీకు మరియు కీన్యా ప్రజలు మరియు ప్రభుత్వమునకు మా సంఘీభావం తెలుపుతున్నాము. మా యొక్క ప్రగాఢ సంతాపమును మృతుల కుటుంబాలకు మరియు త్వరగా కోలుకోవాలన్న శుభాకాంక్షలు క్షతగాత్రులకు అందించగలరు. ఈ విషాదములోంచి కోలుకొని తీవ్రవాదమునకు ధైర్యముగా గట్టి జవాబు తమరు మరియు కీన్యా ప్రజలు ఇవ్వగలరన్న నమ్మకము నాకున్నది. మీ ప్రయత్నములకు సహాయమివ్వటానికి మేము తయారుగా ఉన్నాము.

నా యొక్క అత్యధిక పరిశీలనతో కూడిన భరోసాను మీరు అంగీకరించగలరు. "
న్యూ ఢిల్లీ

సెప్టెంబర్ 22, 2013

.